# శ్రమలు రాకముందే నీ పునాదిని కట్టుకొనుము

## Build your foundation before tribulations come

**పాఠ్యోద్దేశము** : తమకు పరీక్షరాకముందే క్రైస్తవులు యేసుబోధనల నుండి పునాదిని నిర్మించుకొనుటచే తమ జీవితములలో వచ్చు శ్రమల నుండి ప్రయో జనము నొందుటకు ఎట్లు తమ్మును తాము సిద్ధ పరచుకొందురో చూపించుట.

**లేఖన భాగము** : మత్తయి 7:24-27; లూకా 6:47-49.

## ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

**స్థలము** : కపెర్నహూమునకు దగ్గరనున్న కొండలుగల దేశము నందలి ఒక స్థలము. లూకా 7:1

**సందర్భము** : యేసు భూమిమీద చేయుటకు వచ్చిన పనులలో దేవుని రాజ్యమును గూర్చి బోధించుట ఒకటి. ఆ దృష్టితో చూచిన ఇది ఒక ప్రత్యేకమైన సందర్భము కాదు, లూకా 4:43.

**సమయము** : యేసు పండ్రెండుమందిని యెంపిక చేసుకొనిన తరువాత మరియు ఆయనను వారు బాగుగా యెరిగిన తరువాత, లూకా 6:12-19.

**శ్రోతలు** : యేసు శిష్యులు మరియు ఇతర ప్రదేశముల నుండి వచ్చిన అనేక మంది ప్రజలు, లూకా 6:17.

**ఉద్దేశము** : పాత నిబంధన నుండి వారికి బోధించబడిన వాటికంటె ఉన్నతమైన స్థాయిగల జీవితమును గూర్చి ప్రజలు అర్థము చేసుకొనుటకు యేసు సహాయము చేయుచుటెయున్నది. మత్తయి 5:17-20, 7:28,29 చూడుము. అంతరము నుండి బాహ్య దృశ్యము నుండి మోషే ధర్మశాస్త్రమును నెరవేర్చు సంగతులను గూర్చి తన శ్రోతలను ఆలోచించునట్లు చేయవలెనని యేసు ఉద్దేశించెనని మనము ఖచ్చితంగా చెప్పవచ్చును.

## ఉపోద్ఘాతము

క్రీస్తు రాజ్యమునందలి దేవుని కుమారత్వ కార్యక్రమము శ్రమలచే శిక్షణ లేకుండ సంపూర్తిగావించబడదు (రోమా 5:3-5). ఓర్పు యొక్క సద్గుణము పరీక్షచే వృద్ధి చేయబడును (యాకోబు 1:2-4). శ్రమను "క్రీస్తునందు" వున్న ఒక ఆశీర్వాదము కాదని అనుకోరాదు, కాని ఖచ్చితముగా దానిని ఒక ఆశీర్వాదముగా చూడవలెను. కొందరు ప్రజలు శ్రమలు దేవుని యొద్దనుండి వచ్చు శాపమని నమ్ముదురు. హెబ్రీ 12:1-13 వ॥లను పఠించుట శిక్షణను గూర్చిన వ్యతిరేక ఆలోచనలను అధిగమించుటకు మనకు సహాయము చేయును. అయితే, మనకొరకైతే వాటిని మంచిదిగా మరియు మన స్వపరీక్షయందు ఆనందించునవిగా అంగీకరించుటకు, దేవుడు ఈ సృష్టిని చేయుటలో గల సంకల్పమును (ఉద్దేశమును) మనము అర్థము చేసుకొనవలెను. మనము శ్రమలచే శిక్షణనొందుటకు మనలను అనుమతించుటకు ముందే దేవునితో ఆయన యొక్క ఉద్దేశమును పంచుకొనుట యొక్క బలమైన నిరీక్షణను మనము కలిగియుండవలెను. మొదటి భాగము నందలి మొదటి పాఠము యొక్క ఉపోద్ఘాతమును చూడుము. దేవుని కుమారుని యొక్క లక్షణములన్నియు శిక్షణచే వృద్ధిచెందబడక పోవచ్చును, కాని ఓర్పులేకుండా ఇతరులు సాధించిన కార్యక్రమము అపాయకరమైనదై యుండును. ఓర్పు లేనితనము విలువైన అనేక కార్యక్రమములను అకాల ముగింపునకు తీసుకొనివచ్చును.

## పాఠము

దేవుని కార్యము "క్రీస్తునందు" సంపూర్తి చేయబడి యుండెను ఫలితముగా, శ్రమలు వచ్చునా అనునది ప్రశ్నకాదు, కాని, అవి వచ్చునప్పుడు నేను సిద్ధముగా వున్నానా? నా తదుపరి పరీక్ష ఫలితముగా మరింత ఓర్పును నేను సంపాదించగలనా? తదుపరి పరీక్షను నేను అంగీకరింతునా మరియు వాటిని ఎదుర్కొనేంత శక్తి కలిగివున్న వ్యక్తిగా శ్రమలను తప్పించుకోగలనా? అనేవి ప్రశ్నలు. యేసుచెప్పిన ఉపమానము యొక్క ఈ సారమే మన పాఠము యొక్క అంశమై యున్నది.

కాలమునందు ఈ స్థానము నొద్ద మనము వేయుచున్న పునాది యేసుక్రీస్తువలె మన వ్యక్తిత్వమును మరియు శీలమును వృద్ధిచేయుచున్నది. శ్రమలలో మనము ఎదుర్కొను ప్రతి పోరాటము మన అభివృద్ధిని నిరూపించును లేక నిరూపించకపోవును. మనలను పరీక్షించుటలో యేసు యొక్క ఉద్దేశము మన ఆశానిగ్రహ వ్యవస్థలో ఓర్పు అను లక్షణమును పునాదిగా వేసుకొనుటకు సహాయము చేయుట కొరకైయున్నది (యాకోబు 5:7,8). మనము ఇప్పుడు యేసు యొక్క మాటలను విని, వాటిని మన జీవితము యొక్క అలవాటులుగా చేసుకొనినట్లయితే మనము పరీక్షకు తట్టుకొని నిలబడుదుమని మనము తెలసికొనగల మనునది యేసు యొక్క వాగ్దానమైయున్నది.

యేసు ఉపమానమునందలి మొదటి వాక్యమునందు, సామాన్యమైన ప్రతి మానవుని యందు వుండు మూడు అంతర్లీన సహజ అభ్యసనస్థాయిలను ఎట్లు యేసు తాకెనో దయచేసి గమనింపుము. "నా మాటలువిని" అని ఆయన చెప్పినప్పుడు యేసు తన మొదటి (అభ్యసన స్థాయి) స్పష్టముగా తెలియజేసెను. ఈ స్థాయిలో ఆయన మాటలను మన జ్ఞాపకములోనికి స్వీకరింతుము మరియు ఒక అర్థవంతమైన వాక్యమునందు మనము తిరిగి చెప్పగలుగు స్థానమునకు వాటిని అర్థము చేసుకొనుటకు ప్రయత్నింతుము (గ్రాహ్య అభ్యసనము) (cognitive learning).

"నాయొద్దకు వచ్చి ......... ప్రతివాడును" అని యేసు చెప్పినప్పుడు, "జీవాధిపతి" (అపొ. కార్య. 3:15)గా ఆయనయందు మనము విశ్వాసముంచవలసిన అవసరత అన్నిటికంటే ముందుగాయున్నదని ఆయన చెప్పుచుండవచ్చును. యేసు ద్వారా సమస్తమును సృష్టించబడెనని ఆయనయందు విశ్వాసముంచుట మనము నేర్చుకొనక పోతే జీవమును గూర్చిన ఆయన బోధలయందు విశ్వాసముంచ గల శక్తిని కలిగి యుండము (హెబ్రీ 1:1-3). విశ్వాసము మనము ఇష్టపూర్వకముగా నేర్చుకొను (అభ్యసించు) స్థాయియందు వృద్ధిచెందును (affective learning).

మనము వాటిని అనుసరించి ప్రవర్తించుట నేర్చుకొనినప్పుడు, మనము మూడవ అభ్యసనచర్యను పూర్తిచేసితిమి. మనము ఎంచుకొనిన ప్రవర్తనను అభ్యసించాలని యేసు చెప్పటంలేదు. ఆయన యొక్క అర్థము, మనము ఆయన యొక్క బోధలను అర్థము చేసుకొందుము (cognitive) మరియు విశ్వసింతుము (affective) మన యొక్క అలవాటుగా చేసుకొందుము (స్వభావము) (behavior). మన విశ్వాసము మనయొక్క క్రియలచే వెల్లడి చేయబడునని యాకోబు చెప్పెను (యాకోబు 2:18). యేసు శిష్యుడుగా క్రైస్తవ అభ్యసనము ఈ మూడు స్థాయిలతో కూడియున్నది - అలా కాకపోయినట్లయితే నేర్చుకొన్నట్లుకాదు.

ఇంతకు ముందు పాఠమయిన "అంతరంగమందు నివసించుచున్న విత్తనము యొక్క శక్తి"నందు, దేవుని ఆజ్ఞలను మనము అంగీకరించునట్లు తగిన ఆత్మీయ వాతావరణమును మనకు కలిగించుటకు దేవునిరాజ్య సంబంధమైన ఆశీర్వాదములు మనకు ఎట్లు అవసరమైయున్నవో చూచితిమి. ఎప్పుడు మనము దేవుని ఆజ్ఞలను అంగీకరించగలమో, అప్పుడు మనము క్రీస్తులాగున వృద్ధిచెందుచూనుందుము అని మనము నేర్చుకొంటిమి. మనము ఆయన బోధలను విని, వాటి ప్రకారము ప్రవర్తించి నప్పుడు, దేవుని బిడ్డలు సరియైన పునాదిని వేసుకొనుచున్నారని ఆయన చెప్పినప్పుడు యేసు తన ఉపమానమునందలి ఉద్దేశము ఇదైయున్నది. మనము మన పునాదిని కట్టుకొను ప్రక్రియను ప్రారంభించుటకు "తుఫానులు" వచ్చేంతవరకు వేచియుండ కూడదు. యేసు తన స్వరక్తమిచ్చి సంపాదించిన సంఘమునందు మొదట మనము సభ్యత్వము కలిగి యుండవలెనని మనము అర్థము చేసుకొందము (అపొ. కార్య. 20:28; 1 కొరింథి 3:11; ఎఫెసీ. 2:20-22). మనము క్రీస్తు యొక్క శరీరమునందలి అవయవముగా పనిచేయుదుము మరియు ఆ శరీరమునందలి నివాసము నందు మన స్థానము క్రైస్తవులు తమ జీవితకాలపు పునాదిని నిర్మించుకొను పునాదియైయున్నది (అపొ. కార్య. 4:12; 1 కొరింథి 3:11). అది వెలుపట సంభవింపదు.

మత్తయి యేసు కొండమీద చేసిన ప్రసంగమునందలి ఆఖరున ఈ ఉపమానమును నమోదు చేసెను (5-7 అధ్యాయములు). యేసు ఆనందముగా నుండు వ్యక్తియొక్క ఎనిమిది లక్షణములను మరియు వాటియొక్క ఫలితంగా వచ్చు కృపలను తెలియజేస్తూ తన ప్రసంగమును ప్రారంభించెను (5:3-12). ఒక క్రైస్తవుడు ఈ లక్షణములు గల వ్యక్తిత్వమును కొలచు కొలమానమును కలిగియుండినట్లయిన అతడు లేదా ఆమె శ్రమలను సరియైన విధముగా ఎదుర్కొనుట కొరకు మరియు వాటిని సమానము చేయుటకొరకు మంచి పునాదిని వేసుకొనుట ప్రారంభించి యుండును. ఈ లక్షణములు, శ్రమలచే వృద్ధిచెందిన ఓర్పుతో కలసి దేవుని కుమారుడుగా రూపొందు ప్రక్రియను కొనసాగునట్లు చేయును (రోమా 8:29). మనము తిరిగి జన్మించిన తరువాత మనకు సంభవించు ప్రతిదాని యొక్క లక్ష్యము ఇదే. ఇది "మీయందున్న క్రీస్తు మహిమ నిరీక్షణయైయున్నాడు" కొలొస్స. 1:27.

మనలోవున్న ఈ లక్షణముల మీద ఎట్లు మనలను మనము వృద్ధి చేసుకొన గలమో, క్లుప్తముగా ఆలోచించుదుము. అట్లుచేయుటచే రోజురోజుకు బలమైన పునాదిని వేసుకొందుము. "ఆత్మ విషయమై దీనత్వము" కలిగియుండు లక్షణము నేర్చుకొనుటకు ప్రారంభమైయున్నది. ఈ లక్షణమును కలిగియున్న వ్యక్తి అతడు లేదా ఆమె నాకు "సమస్తమును తెలుసు"నని భావించరు. అందునుబట్టి, ఒక క్రైస్తవుడు ఆత్మ విషయమై దీనత్వమును వ్యక్తిత్వమును కలిగియున్నప్పుడు ఇంతక్రితము తెలియని ఒక దానిని గూర్చి తెలసికొనుటకు అతని లేదా ఆమె యొక్క "మానసిక పరిశోధన విభాగము" ప్రయత్నించును. అది మొదటిసారి ప్రయత్నించునప్పుడు బోధించునదై యుండక పరిశోధించునదైయున్నది.

"ఆత్మ విషయమై దీనత్వము" అను లక్షణమును కలిగియున్న క్రైస్తవుడు జీవితము యొక్క దాచబడిన ధననిధులను వెదకుటను కొనసాగించును (ఫిలప్పీ. 4:8). "గొప్ప విలువగల ముత్యము"ను ఎక్కువగా, మరింత ఎక్కువగా ఘనపరచు టను మనము వినయము కలిగి నేర్చుకొందము. ఇప్పుడు పరలోక రాజ్యమును కలిగియుండుట ఫలితముగా వచ్చు బహుమానమై యున్నదని యేసుచెప్పెను (మత్తయి 5:3, 13:44-46). మనము దేవుని యొక్క వాక్యమును నేర్చుకొనువానిగా నుండుటను మొదలుపెట్టుదుము. మనలను మనము పరీక్షించుకొందుము ఎందుచేతననగా స్వపరీక్ష అను గుణమును పెట్టి దేవుడు మానవాళిని సృజించెను (2 కొరింథి 13:5). అందుచేత, మనము "వడలిన చేతులను సడలిన మోకాళ్లను బలపరచు" కొనగలము (హెబ్రీ 12:12). ఎందుచేతననగా, క్రీస్తు వ్యక్తిత్వము మన గురియైయున్నది, గనుక మనము "ఆత్మ విషయమై దీనత్వము" కలిగియుండుటను ఎల్లప్పుడు కొనసాగించుదము. యాకోబు 4:6-10 చూడుము.

మనము దుఃఖపడు లక్షణమును కలిగియుండక పోయినట్లయిన, మన కుటుంబములు మరియు స్నేహితులు కాని ప్రజల జీవితములలో మనము మరింతగా పాల్గనవలసియున్నది.

మన శరీరమునందు బలమైన కండలను వృద్ధిపరచుకొను యేకైక మార్గము వ్యాయామము చేయుటైయున్నది. అదే సూత్రముచే "దుఃఖపడు లక్షణము"ను అభివృద్ధి చేసుకొందుము. మనము సమరయ నుండి యెరికోకు వెళ్ళు మార్గమునందున్న వ్యక్తితో మనము మరింత ప్రయాణమును చేయ వలసి యున్నది (లూకా 10:30-37).

కొందరి ప్రజల కొరకు మనము చేయగలుగు గొప్ప పని సరియైన సమయములో సానుభూతి చెవిని ఎరవిచ్చుటైయున్నది. పరిపక్వతచెందిన క్రైస్తవులు జాగ్రత్తగా విను టను సాధన చేయుట నేర్చుకొందురు, అది యేమైయున్నదనగా, మన సహచరుని యొక్క పరిస్థితులను తెలిసికొనేంతవరకు మనము విందుము మరియు అప్పుడు ఎట్లు అతడు లేదా ఆమె బాధపడుచున్నారో మనము అర్థము చేసుకొనేంతవరకు మనము విందుము. యేసు మార్త చెప్పునది జాగ్రత్తగా వినినప్పుడు ఆయన ఆమెతోను మరియు ఇతరులతోను కన్నీళ్ళు విడచెను (యోహాను 11:35). మనము మన మనస్సుతో మరియు హృదయముతో విందుము మరియు మన ప్రవర్తనయందు స్పందింతుము, 1 యోహాను 3:17-21 చూడుము.

మనము అనేక ప్రజలయొక్క జీవిత పరిస్థితులయందు మనలను మనము అందుబాటులో వుండునట్లు చేసుకొనవలెను - మనము ముందుగా వేసుకొన్న ప్రణాళికా పూర్వకమైన పనులకు సంబంధము లేకుండ వాటిని మనము మన ఇంటి నుండియే ప్రారంభింతుము. మనము మన గురించి మాత్రమే ఆలోచించుటను తగ్గించగలము మరియు మన జీవిత భాగస్వామి మరియు మనబిడ్డలతో కలిసి జాగ్రత్తగా వినుటను సాధనచేతుము. ఫలితముగా వచ్చు ఆశీర్వాదము మనము యేడ్చునప్పుడు ప్రజలు వారి యొక్క మనస్సుతో మరియు హృదయముతో మనలను అదే రీతిగా విందురు (మత్తయి 5:4). మనమూ యేడ్చు సమయము వచ్చును.

మంచితనము లేదా సాత్వికము గల వ్యక్తులు ఇంటిలో, బడిలో, సమాజములో లేదా సంఘములో వుండు పరిస్థితుల యొక్క నియమముల క్రింద తమ్మును తాము వుంచుకొనువారై యున్నారు. మనము పరిస్థితులకు మించిన నియమముల కొరకు వెదకు జనసమూహమునకు చెందిన వారమయినట్లయితే మనము జ్ఞానయుక్తముగా ప్రతి నియమమును గూర్చి మనకు మనము తెలిసికొనుటచే మార్పు చెందగలము. మనయొక్క ఆశానిగ్రహపు విధేయత చివరకు మన అలవాటు వైఖరి అగును. యోహాను "అజ్ఞాతిక్రమము పాపము" అని చెప్పినప్పుడు దానినంతటిని గూర్చి యోహాను చెప్పెను (1 యోహాను 3:4). యోహాను జీవ నియమమునకు సంబంధించి దీనులై యుండ వలెనని క్రైస్తవులకు తెలియజేయు చుండవచ్చును. ఈ నియమము మన ఆత్మల యొక్క స్థితిని మరియు పనిని నిర్వచించుచున్నది. ఆయన రాతిపలకలపై మోషే వ్రాసిన నియమములను గూర్చి తెలియజేయుట లేదు. జీవనియమములు యేసు యొక్క క్రొత్తనిబంధన యందు తెలియ జేసిన నియమములైయున్నవి (హెబ్రీ 8:10; రోమా 8:2,7).

అపొస్తలుడైన పేతురు క్రైస్తవులను తమ దేశచట్టములపట్ల మంచి వైఖరి కలిగి పాటించునట్లు ప్రోత్సహించెను (1 పేతురు 2:13). ఇటువంటి సంతోషకరమైన వైఖరిగా వచ్చు ఆశీర్వాదము భూమిని స్వతంత్రించుకొనుటైయున్నది (మత్తయి 5:5). స్వతంత్రించుకొనుట అనుపదము యొక్క అర్థము వీలునామా వ్రాసి ఇచ్చిన దానిని మనము స్వంతముగా కలిగియుండుటైయున్నది. ప్రతి వ్యయసాయదారుడు ప్రకృతి నియమమును గూర్చిన ఈ సూత్రమును అర్థము చేసుకొనును. అతడు విస్తారమైన పంట కొరకై, తుఫానులు మరియు వర్షాభావ పరిస్థితులు రాకముందే ప్రకృతి నియమాల పట్ల సాత్వికముతో తన పునాదిని వేసుకొనును. అతడు లేదా ఆమె తమ స్వాస్థ్యము యొక్క ఫలితములను పొందుదురు. ప్రకృతి నియమము మరియు జీవ నియమము క్రొత్తనిబంధన యందు ఒకే విధమైన నియమములకు చెందినవై యున్నవి.

"నీతి కొరకు ఆకలిదప్పిక గలవారు ధన్యులు" అని యేసు చెప్పినప్పుడు, మన క్రైస్తవ వ్యక్తిత్వములో భాగముగా మృదువుగా అంగీకరించు మరియొక సంతోషకరమైన లక్షణమును మనకు అనుగ్రహించెను, మత్తయి 5:5. ఎక్కడ మహిమ, ఘనత, లాభము, నష్టము లేదా నింద ప్రధానము చేయబడునటువంటి సందర్భములు వృద్ధిచెందినప్పుడు మనము స్పందించుటకు ముందు ఆలోచించుటకొరకై మనలను మనము అదుపులో పెట్టుకొనవలసిన అవసరతయున్నది. మనము "కొంచెము సేపు అగి" ఏది సరియైనదో నిర్ణయించుకొనవలసిన అవసరం ఉన్నది. "అందరికీ న్యాయము" అను అంశము రాజకీయ నాయకులకు మంచిదైయున్నది కాని అది తుఫాను రాకముందు తమ పునాదిని వేసుకొనుచున్న క్రైస్తవుల కొరకైయున్నది, అది మనమై యున్నాము. ఇతరులు మనపట్ల చేయునట్టుగా మనము ఇతరులకు చేయుదుము (మత్తయి 7:12). మనకు ఎదురైన ఒక సందర్భమునందు మన ప్రవర్తనను ఈ వైఖరి (లక్షణము) నియంత్రించినప్పుడు మనము దేవుని నీతిని వెల్లడి పరతుము మరియు ఆయన, మనము సంతోషముగా నుందుము (రోమా 3:3-5; యాకోబు 1:20). అప్పుడు ఫలితముగా వచ్చు ఆశీర్వాదము "తృప్తి" యై యున్నది.

అన్ని సంస్కృతులలోను మరియు మతములలోను ప్రజలందరు అంగీకరించు నది ఒకటున్నది. మనమందరము సంతోషముగా నుండవలెను. యేసు మనకు ఒక వాగ్దానము చేసెను మరియు ఆయన సంతోషముతో అత్యంత సహచర్యము గల ఒక పదమును ఉపయోగించెను. అది "తృప్తి" అను పదమైయున్నది. "అన్నిటియందు నీతి"ని వెదకు లక్షణమును కలిగియుండవలసిన ప్రాముఖ్యతను చూపించుటకు ఆకలి, దప్పిక అను మన అత్యంత ఆవశ్యకమైన మానవ కోరికలను యేసు యెంచు కొనెను. ఆయన అక్షరార్థము ఈలాగు చెప్పెను, సున్నానుండి పది వరకు అంకెలు గల కొలబద్దపై, మీ యొక్క శరీరము కొరకైన ప్రాథమికమైన భౌతిక అవసరతలయిన ఆహారము మరియు నీటితో సమాంతరముగా నీతికొరకైన మీయొక్క ఆత్మీయ అవసరతను పెట్టుము. నీతి

ప్రతిరాజ్యమునకు పునాదియంత విలువగలది. దేవుని ప్రవర్తన కొరకు ప్రాథమికమైన వివరణాత్మక పదము నీతియైయున్నది. అందుచేత, అది దేవుని బిడ్డల యొక్క పునాది వంటి లక్షణమైయున్నది (రోమా 3:3-5). మనము అది లేకుండ ఇంటినుండి బైటకు వెళ్లకూడదు. అంతే కాకుండ, మనము దానిని ఇంటికి మనతో తీసుకొని వెళ్ళవలెను. ఫలితగా వచ్చు ఆశీర్వాదము తృప్తియైయున్నది. అందుచేత, సంతోషముగా నుందుము.

దయాళుత్వమను లక్షణమును మనము కలిగి యున్నప్పుడు ఇప్పుడు ఏది మంచో ఇతరులకు నేడు చేయుదుము మరియు వారియొక్క భవిష్యత్తు కొరకు కూడా చేయుదుము. తల్లిదండ్రులు పిల్లలను క్రమశిక్షణలో పెంచునప్పుడు వారు తమ బిడ్డలపట్ల దయగలిగి యుందురు. మనము క్రమశిక్షణలో బెట్టుటలో మన బిడ్డను సంతోషబెట్టవలెనని కోరుకొనుచుండుటలేదు. అయినప్పటికి మనము వారి యొక్క దీర్ఘకాలిక ప్రయోజనమును మన మనస్సులో ఉంచుకొందుము. ఇటువంటి వైఖరిని కలిగియున్న కొంతమంది ప్రజలు, ప్రస్తుతము దానిని కోల్పోయిరి ఎందుచేతననగా వారు దానిని తమ స్వాధీనములోనికి తీసుకొనిరి, లేదా వారు అనేక సందర్భములలో అట్లు ప్రవర్తించితిమని భావించినందున. అక్షరార్థముగా వారు "గొఱ్ఱెల మధ్యకు తోడేళ్ళ"వలె తరలివెళ్ళిరి మరియు వారు "పట్టబడిరి". మనలో కొందరు అక్కడ వుండిరి. యేసు తన శిష్యులను కృపాపరిచర్యలపై పంపినప్పుడు, "పాములవలె వివేకులును పావురమువలె నిష్కపటలునై యుండుడి" అని ఆయన సూచించెను (మత్తయి 10:16). ఈ కృపాపరిచర్యల యొక్క ముఖ్యమైన లక్ష్యము దేవుని యొక్క రాజ్యమును ప్రకటించుటైయున్నది.

క్రైస్తవులు, మరి యే యితర కారణంచేత కాకపోయినట్లయితే, కృపచూపు చుండుట యొక్క ఈ సంతోషమైన లక్షణమును పెంపారుచేయు పనులలో పాల్పొంద వలసిన అవసరతయున్నది, అది అంతిమ తీర్పునందు సహాయకారిగా నుండును (యాకోబు 2:12,13). దేవుడు మన తీర్పునందు కృపను కనుపరతునని వాగ్దానము చేయలేదు, కాని ఆయన షరతులతో కూడిన కృపను అందించెను. కృపను స్వీకరించుట కృప కలిగియుండు లక్షణమును అభ్యసించు ఫలితముగా వచ్చు ఆశీర్వాదమని యేసు చెప్పెను. బహుశా ఆయన "తీర్పుదినము"ను గూర్చి కంటె ఎక్కువగా మన ప్రస్తుత జీవితమును ఆలోచిస్తూయున్నాడు. అపొస్తలుడైన పౌలు క్రైస్తవులు కృపా లక్షణమును వెల్లడిపరచిన సంఘటనను గూర్చి కృషిచేసెను. అది ఇతరులకు తమ భౌతిక అవసరతలతో పాటు సహాయముచేసెను, అది దేవునిని ఘనపరచెను మరియు కృపచూపిన వారందరి కొరకు ప్రార్థించినట్లు మిగతా క్రైస్తవు లందరిని పురికొల్పెను. కృపతో చేయు తమ ప్రాథమికమైన క్రియ యొక్క ఫలితమునకు "వర్థిల్లచేయుట"ను జతచేతునని దేవుడు ఎట్లు వాగ్దానము చేసెనో దయచేసి గమనింపుము. 2 కొరింథి. 9:8-15 చూడుము.

"హృదయశుద్ధి" కలిగియుండు మన లక్షణము కొన్ని సంగతులను చేయకుండు టచే మెరుగుగా వృద్ధిచెందును (ఫిలిప్పి. 2:14-16). మనము పరిశుద్ధతలేని సంగతులను వినుట ఆపివేతుము (తీతు 1:15,16). మనకు ప్రాముఖ్యత నియ్యని పరిస్థితులలో మనలను మనము తీర్పరిగా చేసుకొనుటను మనము మానివేతుము (యాకోబు 4:11,12). కొన్ని సంగతులను గూర్చి ఆలోచించుటను సులువుగా మానివేసి, ఇతర వాటిని గూర్చి ఆలోచిస్తాము (1 తిమోతి 5:22). మానవునియొక్క ఆత్మ మానవుని యొక్క ఆలోచనలను యెరిగినట్లయితే, అప్పుడు మానవుని యొక్క ఆత్మ ఆశను నిగ్రహించుకొనును. మానవునిలో వున్న శక్తి గల ఒక గుణము మనము దేనిని గూర్చియైతే ఆలోచిస్తున్నామో దానిని గూర్చి ఆలోచించ గలము. ఆత్మసంబంధి అతని లేక ఆమె యొక్క మనస్సు యేసు బోధించిన సంగతులను ఆలోచించునట్లు మరియు చేయునట్లు చేయును (1 కొరింథి 2:11).

హృదయ శుద్ధిగలిగి ఒకరినొకరు ప్రేమించుకొనవలెనను ఆజ్ఞచే యేసు క్రైస్తవులకు సవాలు విసరెను (1 తిమోతి 1:5). మనము ప్రేమించుటను నేర్చుకొనుటకు కృషి చేయుచుండగా మనము ఆయన ఆజ్ఞను మన లక్ష్యముగా అంగీకరించగలము. మన హృదయమును పరిశుద్ధముగా నుంచుకొనునట్లు కాపాడుకొనుటకు కృషిచేయుట మొదటిమెట్టై యున్నది. యేసు దీనిని మనకు సాధ్యపరచెను. ఎందుచేత ననగా మన పాపములకొరకైన ఆయన మరణముచే మనము శుద్ధి చేయబడితిమి (1 పేతురు 1:22). ఆయన హృదయశుద్ధి కలిగి ప్రేమించెను.

చంటిబిడ్డలు హృదయశుద్ధి కలిగి ప్రేమింతురు (మత్తయి 18:3,4, 19:4). హృదయశుద్ధి కలిగి ప్రేమించిన ఒక వ్యక్తికి ఉదాహరణగా నతనయేలును చెప్పుకొన వచ్చును. ఎందుచేతననగా అతనియందు యే కపటము లేదు (యోహాను 1:47). అతనియందు ఎటువంటి చెడుతలంపు లేదు. ఫలితముగా అతను యేసును దేవుని కుమారుడుగా వెనువెంటనే గుర్తించెను. హృదయశుద్ధి కలిగియుండుట ఫలితముగా కలుగు ఆశీర్వాదము మనము దేవుని చూతుము (మత్తయి 5:8). ఎట్లు మరియు ఎక్కడ మన హృదయము చాలినంతమట్టుకు శుద్ధిగా నుండునో ఎన్నడు మనకు తెలియదు. లేఖనములు దేవునిని ఎవ్వడు చూడలేదని చెప్పుచున్నప్పటికి, తాను సృజించిన ప్రజలయందున్న తన బిడ్డలచే తాను చూడబడవలెనని దేవుడు కోరుచు న్నాడు (యోహాను 1:18; యాకోబు 3:9; 1 యోహాను 4:20).

మనము ఇతరుల మధ్యనున్న తగవులను పరిష్కరించు మన ప్రయత్నం నందు సమాధానకర్తగాను లేదా సమస్యలకర్తగాను వుందుము. సమాధానకర్తగా నుండుటలోని మన సామర్థ్యమును మెరుగుపరచుటకు ప్రారంభించు మార్గము దేవునితో మన సంబంధ మును మొదట మెరుగు పరచుకొనుటై యున్నది. మనము దేవునితో సమాధానము లేకుండ మనతో మనము

సమాధానము కలిగియుండుటను ఆశించ కూడదు. దేవునితో సమాధానము కలిగియుండుటకు మన ప్రతిపాపము నుండి మనము మారుమనస్సు నొందవలెను మరియు మన పాపములను ఆయన క్షమించెనని విశ్వాసముంచవలెను. యేసుయొక్క యాజకత్వము, మన తండ్రియైన దేవునితో మనకు సమాధానము కలుగజేయుటకు 24గం॥లు పనిచేయును. ఆయన పరిశద్ధుడు నీతి మంతుడైయున్నాడు మరియు మానవులందరు మంచిచెడుల జ్ఞానమును కలిగియున్నందున పరిశు ద్ధులు నీతిమంతులు కారు. మన ప్రధానయాజకుడైన యేసు, మన మధ్యవర్తియైయున్నాడు (1 తిమోతి 2:5). ఇప్పుడు ఆయన దేవునితోనున్నాడు కాని ఆయన మనలను అర్థము చేసుకొనుటకు మన మధ్యకు వచ్చెను. అందునుబట్టి, ఆయన దేవునిని మరియు మనలను ఇద్దరిని అర్థము చేసుకొనును (హెబ్రీ 2:16-18; 4:14-16; 5:7-10). ఆయన మన సమాధానకర్తయైయున్నాడు (రోమా 5:1). విశ్వాసమూలముగా నీతిమంతులుగా తీర్చబడు పద్ధతిని మనము అర్థము చేసుకొన వలెను మరియు విశ్వాసముంచ వలెను. ఇది దేవునితో మరియు మనలో మనకు సమాధానమును ఇచ్చును.

ఇప్పుడు మనము సమాధానకర్తయొక్క పాత్రను గూర్చి ఆలోచించుదము. మనము దేవునితో మరియు మనతో సమాధానము కలిగియున్న తరువాత పైనుండి వచ్చు జ్ఞానము మూలసాధనమై యుండుట మనకు కావలయును. జ్ఞానమునకు వున్న ఒక నిర్వచనము, మనము మన జీవితము యొక్క అనుభవమునకు సత్యమును అన్వయించుట యున్నది. మనము దేవుని సత్యమును ఆయన యొక్క వాక్యము నుండి తెలసుకొనవలయును. మనము ఆయన ప్రసంగమునందు చెప్పబడిన సంతోష భరితుడైన వ్యక్తి యొక్క ఆరోగ్య వంతమైన లక్షణములయందు పరిపక్వత చెందవలసి యున్నది. ఇట్టి లక్షణములు గల క్రైస్తవులు ప్రజల పట్ల ఆసక్తి కనబరతురు మరియు మనము వారికి సహాయము చేయవలసియున్నది. ఇది మన యొక్క వ్యక్తిత్వము మరియు శీలమైయున్నది. యేసుచే బోధించబడిన లక్షణముల సారాంశము మన గుర్తింపైయున్నది. ఇప్పుడు మనము యాకోబుచే మన ముందుంచబడిన నియమ ముల ప్రకారము సమాధానపరచు పోరాట పరిధిలోనికి ప్రవేశించుటకు సిద్ధము గానున్నాము. యాకోబు 3:13-18 చూడుము. క్రైస్తవులందరు దేవుని యొక్క బిడ్డలుగా దత్తత చేయబడిరి. సమాధానపరచు క్రైస్తవులు మధ్య వర్తులుగా వారియొక్క సఫలతను బట్టి "దేవుని కుమారులనబడుదురు." ఇది సమాధానకర్తల లక్షణమును వృద్ధిచేసి కొనుట యొక్క ఫలితముగా వచ్చు ఆశీర్వాదమై యున్నది (మత్తయి 5:9).

"నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు" (మత్తయి 5:10). ఇది యేసు తన ప్రసంగమునందు పేర్కొన్న ఎనిమిదవ లక్షణమైయున్నది. ఇది ఒక లక్షణముగా అనిపించదు మరియు ఖచ్చితముగా ఆలోచించిన కాకపోవచ్చును. అయితే, నీతి నిమిత్తము హింసింపబడుటకు సిద్ధముగా నుండుటకు ఒక ప్రత్యేక లక్షణమైయున్నది. దయచేసి ఈ పాఠము యొక్క ఉపోద్ఘాతమును పునఃపరిశీలన చేయుము. మన పాఠమునందలి ఈ ఉపమానమును ఆయన అందించుటకు ముందే ఆయన యొక్క ప్రసంగమునందు అనేక ఇతర సంగతులను యేసు చెప్పెను. ఈ పాఠము యొక్క ఉద్దేశమునకు సంబంధించి వాటియొక్క ప్రాముఖ్యతను దయచేసి పరిగణించుము.

యేసు యొక్క మాటలను విని వాటిచొప్పున చెయ్యని క్రైస్తవులపై దేవుడు కృప చూపించుచున్నాడు! శ్రమ వచ్చినప్పుడు వారు దానికి "కష్టము" అని పేరు పెట్టుదురు మరియు వారు పడిపోవుట దాని ఫలితమైయున్నది. "దాని పాటుగొప్పది" (మత్తయి 7:27). ఆయన సంఘమునందు మనము మన పునాదిని కట్టుకొనుచుండగా ప్రభువు మనలను దీవించుచూ నుండును గాక. ఈ జీవితాను భవము మహిమ యొక్క మన నూతన స్థాయిని స్థిరపరచు (కట్టు) చుండినట్లయిన, మనము ఎదుర్కొను తదుపరి పరీక్షను మనము తట్టుకొని నిలుచుందుము గాక (2 కొరింథి 3:18).

## చర్చకొరకైన ప్రశ్నలు

1. శ్రమలు వచ్చునని ఎందుకు క్రైస్తవులు నిశ్చయించుకొనవలెను?
2. మనకు వచ్చు శ్రమలను కష్టమైన రీతిలో చూడకుండునట్లు ఎట్లు హెబ్రీ. 12:1-13 సహాయము చేయును.?
3. ఎందుకు వ్యక్తిగతమైన పరీక్ష కొందరికి ఆనందము మరియు మరికొందరికి విషాదమై యున్నది?
4. శీలము ఎట్లు ఋజువుచేయబడును?
5. ఆత్మీయ అభివృద్ధి ఎట్లు పరీక్షించబడును?
6. ఎందుకు మనము దేవుని యొక్క ఆజ్ఞలను అంగీకరించగలవారమై యుండ వలెను?
7. యేసు కొండమీద చేసిన ప్రసంగమునందలి బోధల నుండి "మంచి పునాది"ని నిర్వచింపుము?
8. యేసుచే చెప్పబడిన లక్షణములను వృద్ధిపరచుకొనుటకు లేదా మెరుగు పరచు కొనుటకు ఒకడు చేపట్టవలసిన మార్గము యేమిటి?
9. "నీతి నిమిత్తము హింసించబడుట" యేసు చెప్పిన ఉపమానముతో ఎట్లు సంబంధము కలిగియున్నది?
10. యేసు చేసిన బోధలమీద ఆధారపడి ప్రవర్తించని వ్యక్తిని గూర్చి యేమి చెప్ప బడెను?